




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




## సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్షెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ( మిగితా...2లో )

---

#### బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే విద్యార్థుల

## సంక్షేమంపై దృష్టి సారించాలి

### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని, వారికి అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు.ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని, విద్యా సంవత్సరానికి ఎలాంటి ఆటంకం కలగకుండా కృషి చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

#### ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా

## విద్యా బోధన

2లో

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



---

### తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ప్రతిఒక్కరు పాల్గొనాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసిందన్నారు.ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, క్యూ అర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు గాను http //www.telangana.gov.in/telanganarising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై ( మిగితా...2లో )

## స్వదేశీ ఉత్పత్తుల్లో స్వచ్ఛత

2లో



### కలెక్టర్ ను సన్మానించిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం. జాతీయస్థాయిలో వరుసగా నాలుగుసార్లు కలెక్టర్ ఆధ్వర్యంలో మన జిల్లాకు అవార్డు రావడం, ఆ విధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో శ్రమిస్తున్న కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ కి పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సన్మానించడం జరిగింది, పాల్గొన్న సభ్యులు ఆరెల్లి మల్లేష్, మెస్రం జంగు బాపు, బాల శంకర్ కృష్ణ, పంద్రం శ్యామల, తోట విజయ్, ఉషారాణి, లక్ష్మి కాంత్ సన్మానించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 15 అక్టోబర్ 2025

# సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా


## విద్యా బోధన

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రైవేటు బడులకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు.



తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫార్ములు, నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలు అందుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్‌పై సమీక్ష చేశారు. సామాన్య శాస్త్ర పాఠానికి సంబంధించిన పటాలను బోర్డుపై గీయించి, విద్యార్థుల అవగాహన స్థాయిని అంచనా వేశారు. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షలపై భయపడకుండా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను సాధించవచ్చు అని కలెక్టర్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్ పురోగతి, బోధన నాణ్యతపై వివరాలు కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తి హాజరు నమోదు కావాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో వారిని మెరుగుపరచాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా చూడాలని అన్నారు. సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, పునరావృత పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థిని ప్లక్ష్య స్వయంగా వేసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించగా, ఆమె ప్రతిభను కలెక్టర్ అభినందించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ పుష్పలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

### బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే విద్యార్థుల

## సంక్షేమంపై దృష్టి సారించాలి

### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరవాయి...**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి మండల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో భాగంగా ఎంపికైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన,



ఆరోగ్యం, మౌలికవస్తుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థుల హాజరును పర్యవేక్షిస్తూ హాజరు శాతం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ ఉత్పత్తుల్లో స్వచ్ఛత


**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:** స్వదేశీ వస్తువులు స్వచ్ఛంగ, నాణ్యత గా ఉంటాయని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున గోలేటి సిఈఆర్ క్లబ్ లో వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్తాన్ వారు ఏర్పాటు చేసిన ఖాదీ మేళ స్టాల్ ని జిఎం ప్రారంభించారు. గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్టాల్ లోని వస్త్రాలను పరిశీలించారు. రాయితీ వివరాలు ఉద్యోగులకు స్పష్టంగా వివరించాలని జనరల్ మేనేజర్ నిర్వాహకులకు సూచించారు. ఈ నెల 19వ తేదీ వరకు నిత్యం ఉధయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మేళా నిర్వహించ బడుతుందని, వస్త్రాల కొనుగోలుపై 25 నుండి 40 శాతం వరకు రాయితీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సింగరేణి కార్మికులకు 20 వేల వరకు వస్త్రాలను క్రెడిట్ పై అందిస్తామని 5 వాయిదాలలో చెల్లింపు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు ఎస్ తిరుపతి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, నిర్వాహకులు చంద్రమౌళి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల

## సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి...**

పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి




సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ సహాయ అధికారి పురుషోత్తం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### మైనర్ బాలికపై లైంగిక దాడికి బాల్పడ్డ బాబా అరెస్ట్, రిమాండ్ తరలింపు

## ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు...నిందితునిపై ఫోక్సో కేసు.




**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:** ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక తరచూ అనారోగ్యానికి గురవుతూ ఉండటంతో, తన స్నేహితురాలు తండ్రి మంత్రాలతో, తంత్రాలతో తాయిత్తులతో నయం చేస్తానని నమ్మబలికి, బాధితురాలితో సహా బాధితురాలీ కుటుంబ సభ్యులను ఈనెల 9వ తారీఖున నిర్మల్ జిల్లా సోన్ నది సమీపంలో పలు పూజా కార్యక్రమాలు చేసి తిరిగి 11 వ తారీఖున ఆదిలాబాద్ పట్టణంలోని బాధితురాలి స్వగృహానికి తీసుకెళ్లడం జరిగింది అదే రోజు రాత్రి నిందితుడు షేక్ కలీం బాధితురాలి ఇంట్లో బస చేసి, పూర్తిగా నయం కావాలంటే ఈరోజు రాత్రి ఒంటరిగా బాధితురాలితో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని నమ్మబలికి కుటుంబ సభ్యులను వేరే గదిలో ఉంచి రాత్రి సమయంలో బాధితురాలు పై లైంగికంగా వేధింపులకు పాల్పడడం జరిగింది. ఆ సమయంలో బాధితురాలు కి నీ సమస్యలన్నీ పోతాయి కుటుంబ సభ్యులకు చెప్పిన వారిని చంపేస్తానని బెదిరించినట్లు మరుసటి ఉదయం బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పగా,వెంటనే ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బాధితురాలి తల్లిదండ్రులు వచ్చి ఫిర్యాదు చేసిన సందర్భంలో.ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితుడు షేక్ కలీం (మారేగావ్ గాదిగూడ మండలం) పై మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి పాల్పడిన కారణంగా ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ప్రజలు మంత్రాలను, బాబాలను, తంత్రాలను నమ్మవద్దని, ఎలాంటి వైద్య సమస్యలు ఉన్న నిర్భయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాన్ని సంప్రదించాలని సూచించారు. ఇలాంటి వారి పట్ల ఎవరైనా మోసానికి గురైన యెడల జిల్లా పోలీస్ యంత్రాంగానే నిర్భయంగా సంప్రదించవచ్చని తెలిపారు. నిందితు షేక్ కలీం పై దర్యాప్తు కొనసాగుతుందని అతని అరెస్టు చేసి ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# .ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను





ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మండల కేంద్రంతో పాటు దాబోలి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. గిరిజన ప్రాంతాలలో పేదలకు నాణ్యమైన గృహాలను సకాలంలో అందించడం ప్రభుత్వ లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని సిర్పూర్ (యు) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని జామిని గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన, విద్యా బోధన తీరు, హాజరు పట్టికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, విద్య శాఖ అధికారులు, సంబంధిత మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు

### - రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక

**మంచిర్యాల,అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం – మీ దార్శనికత – మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ – తెలంగాణ రైసింగ్ విజన్ – 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ. లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు జరిగే విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ https://www.telangana.gov.in/telanganarising/ కోడ్ లను తమ కార్యాలయాలలో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ – 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/

TELANGANA RISING 2047
Take Citizen Survey Now

### ప్రభుత్వ భూమిలో నిర్మాణం పూర్తయిన

# వృద్ధాశ్రమ భవనం స్వాధీనం

### - తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ

**మందమర్రి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మించిన వృద్ధాశ్రమాన్ని (హ్యాపీ హోమ్) ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోనీ ప్రభుత్వ భూమిలో టెండరు ప్రక్రియ ద్వారా నిర్మాణం పూర్తి చేసుకున్న వృద్ధాశ్రమాన్ని నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న



వృద్ధాశ్రమ భవనంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడంతో సదరు కాంట్రాక్టరు నుండి భవనాన్ని స్వాధీన పరచుకుని తాళం వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టెండరు ద్వారా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కొంగల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో వృద్ధాశ్రమం నిర్మాణానికి టెండర్ పిలువగా టెండర్ తగ్గించుకొని మరి పనులు చేపట్టడం జరిగిందని, నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు మజులు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమం నిర్మాణంతో పాటు వృద్ధులకు వంట చేయడం కోసం కిచెన్ షెడ్ నిర్మాణం చేయడం జరిగిందని, బిల్లులు పెండింగ్ ఉండటంతో గోడలు పూర్తై స్లాబ్ పని మాత్రమే మిగిలిందని, అంతేకాకుండా నీటి వసతి కోసం బోర్ ఏర్పాటు చేశామని, ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తే మిగతా పనులు, కలర్ పనులు కూడా పూర్తి చేస్తామని వీటికి సంబంధించిన బిల్లులు గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమ భవనాన్ని తహసిల్దార్ చేతుల మీదుగా ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కాంట్రాక్టర్ తిరువతి రెడ్డి స్పష్టం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తహసిల్దార్ ను కోరగా, సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ మరల దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి, విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బిల్లులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని సదరు కాంట్రాక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు తోట సురేందర్, సీపెల్లి సాగర్ పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో లక్ష్యసాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని



రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తిచసే విధంగా ఆయా రైస్ మిల్లర్ల నిర్వాహకులు కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ 2025- 26 సంవత్సరానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుందని, ఈ నేపథ్యంలో రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ, డిఫాల్టర్ గా ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. లక్ష్యాల వివరాలను సమీక్షించి త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబారుతున్న పత్తి చెట్లు ఆందోళనలో రైతులు

**నెన్నెల సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో పత్తి పంట నీరు గారి ఎర్రబారుతున్నవని దీంతో పత్తి నల్ల మారిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత వారం రోజులు నుంచి ఎడతెరిపి లేని వానలు కురుస్తుండడంతో పత్తి పంట నీరుగారు తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి పంట సైతం ఎక్కడికక్కడ గట్లు కొట్టుకుపోయి పంట ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం లేదని దీనికి తోడు పంట తెగుళ్లు అధికమవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది వర్షాకాలం పొడవున అధిక భారీ వర్షాలు కురుస్తుండడంతో ఇప్పటికే పంటలు చేయి జారిపోయాయని దిగులు చెందుతున్నారు. దీనికితోడు పత్తి కాయ ముదిరే సమయానికి మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో పూర్తిగా పంట చేతికందే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. లక్షల్లో అప్పులు చేసి పంట సాగు చేస్తున్నామని కౌలు వెళ్లే పరిస్థితి లేదని రైతుల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా ఈ సంవత్సరం రైతుకు గడ్డు కాలమేనని పలువురు రైతులు అంటున్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### - జెడ్పి సీఈవో గోవింద్

**సోన్, అక్టోబర్ 14 సూర్య మేజర్ న్యూస్:**


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని జెడ్పి సీఈఓ గోవింద్ అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయపు సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఎక్కడి



వరకు వచ్చాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు వరకు ఎన్ని ఇళ్ల నిర్మాణం చేపట్టారు. పనులు ఎంతవరకు జరిగాయని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవసరమైతే ఐకెపి ద్వారా రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ హాజరు శాతాన్ని (ఎఫ్ ఆర్ ఎస్) ను పకడ్బందీగా అమలు చేసి, హాజరు శాతాన్ని పెంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యత నిర్మూలనకు వయోజన విద్య తరగతులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంఈఓ పరమేశ్వర్, ఎంపీవో మహేందర్, ఏపీఎం, ఏపీవో కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజసవ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సాదా బైనమా దరఖాస్తులు, వివిధ అభివృద్ధి పనుల కొరకు సేకరించిన భూములు, దేవాదాయ, వక్ఫ్, సీలింగ్ భూముల వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రహదారులు, జాతీయ రహదారుల నిర్మాణాలలో ముంపుకు గురైన భూముల వివరాలు, ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్, సీలింగ్ భూములు, నిషేధిత జాబితాలో గల భూముల వివరాలతో స్పష్టమైన నివేదిక త్వరగా సమర్పించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తులు రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత వారసులకు, దరఖాస్తుదారుడికి నోటీసులు అందజేయాలని, దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా ప్రక్రియలో దరఖాస్తులకు సంబంధిత యజమానులకు నోటీసులు అందించాలని, దరఖాస్తులు త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

### - టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ



**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

# వాంకిడి మండలంలో ఘనంగా ధమ్మ దీక్ష దినోత్సవం



**వాంకిడి, అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మంగళవారం ధమ్మ దీక్ష దివస్‌ను ఘనంగా నిర్వహించారు. 1956 అక్టోబర్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని దాదాపు ఆరు లక్షల మందికి బౌద్ధ ధర్మదీక్ష ఇచ్చిన దినాన్ని ప్రతి సంవత్సరం దీక్ష దినంగా జరుపుకుంటున్నట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ ు "అక్టోబర్ 14, 1956న నాగపూర్‌లో, అక్టోబర్ 16న చంద్రపూర్‌లో, 1960 డిసెంబర్ 8న వాంకిడిలో, 2006 అక్టోబర్ 29న ఆసిఫాబాద్‌లో, 2007 అక్టోబర్ 27న సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ధర్మదీక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అప్పటి నుండి ప్రతి ఏడాది ఈ ప్రాంత బహుజనులు ధమ్మ దీక్ష దినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు" అని పేర్కొన్నారు.ఆయన ప్రసంగానికి ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, త్రిసరణ, పంచశీల ఆలపించారు. అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, చేతుల మీద పంచశీల జెండాను ఆవిష్కరించారు.

## సీనియర్ బౌద్ధ ఉపాసకుడు జయరాం ఉప్రేకు ఘన సన్మానం

ధమ్మ దీక్ష దినోత్సవం సందర్భంగా సీనియర్ బౌద్ధ ఉపాసకులు, భారతీయ బౌద్ధ మహాసభ మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రేకు ఘన సన్మానం అందించారు. ముస్లిం మైనారిటీ నాయకుడు, ఎక్సీడ్ బ్యాటరీ డీలర్ నవ్వాద్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యాం రావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, బీఎస్పీ మండల అధ్యక్షులు శ్యాం రావు దొండుజి దర్గే, నాయకులు దుర్గం పెంటు, ప్రేమసాగర్, విఠల్ చునార్కర్, కోబ్రగడే కుమార్, మహాత్మే మధుకర్, నాగసేన్ ఉప్రే, యువజన నాయకులు దుర్గం దీపక్, కొయ్యల మహేష్, దుర్గం మనోజ్, భీమ్రావు, అన్నారావు, నూతన్ చునార్కర్, విఠల్, బల్వంత్ ఉప్రే, పిప్పిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



### దళిత విద్యార్థుల భవిష్యత్తుతో

## చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా విద్యనభ్యసిస్తున్న దళిత విద్యార్థుల పెండింగ్ బకాయిల విడుదల చేయాలని కోరుతూ ఐక్య



విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ (టీవీయువి), చేరాల వంశీ (జెఎస్వి)లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల మంది దళిత విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ పాఠశాల పథకం ద్వారా విద్యను అభ్యసిస్తున్నారు వారికి ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడం వలన ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను తరగతులకు అనుమతించడం లేదని దీంతో విద్యార్థులు చదువులు అగమ్య గోచరంగా మారాయని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో సవతి తల్లి ప్రేమ చూపించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ పాఠశాల నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

### విద్యుత్ వినియోగదారులే

# దేవుళ్ళు

### - వారిని కాపాడుకోకుంటే మనుగడ ఉండదు - విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ ఎరుకల నారాయణ



**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

విద్యుత్ వినియోగదారులు దేవుళ్ళు అని వారిని కాపాడుకుంటేనే విద్యుత్ శాఖ మనగడ సాధిస్తుందని లేకుంటే ప్రమాదంలో పడిపోతుందని విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక (ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ) చైర్ పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. బెల్లంపల్లి పట్టణ సబ్ డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల సదస్సును మంగళవారం రోజున డివిజన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నారాయణ మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. వినియోగ దారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎప్పటికప్పుడు జవాబుదారీగా అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. వారిని కాపాడుకోకుంటే ఇతర ప్రైవేటు విద్యుత్ సంస్థలు ముందుకు వచ్చే ప్రమాదం నెలకొందన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించి వినియోగదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అప్పుడే విద్యుత్తు సంస్థపై వినియోగదారులకు నమ్మకం రెట్టింపు అవుతుందన్నారు. బెల్లంపల్లి డివిజన్ లోని విద్యుత్తు కార్యాలయాల్లో సిటీజన్ చార్టర్ బోర్డులను ఏర్పాటు చేసి కిందిస్తాయి నుంచి అన్ని విభాగాల అధికారుల మొబైల్ నంబర్లు బోర్డు లపై రాయించాలని డివిజనల్ ఇంజనీర్ బానోతు రాజన్న ఇతర అధికారులను చైర్మన్ ఆదేశించారు. రైతులు తమ పొలాల్లో వినియోగిస్తున్న విద్యుత్తుకు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయమై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వినియోగదారుడికి ఎలాంటి సమస్య లేకుండా చూసిన నాడే విద్యుత్ బిల్లుల చెల్లింపులో పురోగతి వస్తుందన్నారు. విద్యుత్ వినియోగదారులకు అధికారులు సిబ్బంది ప్రతి ప్రాంతంలో 24 గంటలు సేవలు అందించాలని, వినియోగదారులకు విద్యుత్ సంస్థలపై వినియోగదారులకు నమ్మకం కలిగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వినియోగదారులు లేకుంటే విద్యుత్ సంస్థ రానున్న రోజుల్లో ఉండబోతున్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ఈ విషయాన్ని గమనించి విధులు నిర్వహించాలన్నారు. ఈ సదస్సులో తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ మెంబర్ సలండ్ల రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ లకావత్ కిషన్, మంచిర్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉత్తం జాడే, బెల్లంపల్లి డీ.ఈ బి. రాజన్న, ఈడీఈ ఎన్ రాజశేఖర్, టౌన్ ఏఈ మల్లేశం, ఈ ఆర్ వో శ్రీనివాస్, రూరల్ ఏ ఈ మదన్ మోహన్, టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు సిబ్బంది రైతులు వినియోగదారులు పాల్గొన్నారు.

### వీదిలైట్ల కు తాడ్ లైన్ ఏర్పాటు చేయాలి

**- అన్ని కాలనీల్లో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలి...**

**- విద్యుత్ వినియోగ దారుల ఫోరం చైర్ పర్సన్ నారాయణ కు మాజీ కౌన్సిలర్ కటకం సతీష్ వినతి.**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో వీధిలైట్లకు మూడవ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ రూ,, 1.50 కోట్లు విద్యుత్ శాఖ కు చెల్లించినందున అన్ని వార్డుల్లో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీయియనుకోవాలని లేనియెడల నిరంతరం లైట్లు వెలుగుతూ ఉండడంతో మున్సిపాలిటీకి అధిక విద్యుత్ బిల్లు వస్తుందని దాన్ని నివారించేందుకు విద్యుత్ అధికారులు థర్డ్ లైన్ ఏర్పాటు చేసి వీధిలైట్లు నియంత్రించాలని కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ కటకం సతీష్ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల గ్రామ పంచాయతీ భూములు కబ్జాదారులకు కల్పతరువు

**- కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల నెమిల్ల గుట్ట ఏమైంది? - కన్నాల గ్రామపంచాయతీలో 60 సర్వే నంబరు నందు 55 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమి ఇందిరమ్మ గృహాలకు కేటాయించాలి- రైతు - కార్మికుల సంఘాల వేదిక డిమాండ్**



**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీలో ప్రభుత్వ భూమిని కొంతమంది బడా వ్యాపారస్తులకు, అలాగే ప్రజాప్రతినిధులకు లావని పట్టా చేసి రియల్ ఎస్టేట్ చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు గైకొనాలి.గుట్టలకు పట్టాలిచ్చిన అధికారులను తక్షణమే ఉద్యోగాల నుండి తొలగించాలి.ప్రభుత్వ,అసైన్డ్, భూములు,అనర్హులకు లవని పట్టాలు, లావని పట్టాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, నాల పర్మిషన్ లు, గత ప్రభుత్వంలో అసైన్డ్ కమిటీలే లేవు, లవని పట్టాలు ఎలా ఇచ్చారు. ఎర్రకుంట చెరువు పై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి యధావిధిగా ఎర్రకుంట చెరువు పనులను యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభించాలి. బెల్లంపల్లి నియోజకవర్గం లోని కన్నాల గ్రామపంచాయతీ నందు నెమిల్ల గుట్టని కొంతమంది రియల్ ఎస్టేట్, మరియు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు గుట్టను మాయం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఫ్లాట్లు చేసినారు. ఈ యొక్క ప్రాంతంలో దాదాపు 20 ,30 సంవత్సరాల క్రితం నెమిళ్ళ గుట్ట ఉండేది. ఇక్కడ నెమళ్ళు, ఉండేవి అందుకే ఆ గుట్ట ప్రాంతాన్ని నెమిల్ల గుట్ట అని నామకరణం ఉండేది. కానీ కరోనా కాలం వినియోగించుకొని కొంతమంది భూ కబ్జామాఫియా వ్యక్తులు గుట్టను నామరూపాలుగా లేకుండా చేసి ఆ మట్టిని అక్కడ ఉన్నటువంటి చెరువు నందు నింపి చెరువు కూడా లేనివిధంగా ఫ్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. దీనికి గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కూడా వత్తాసు పలికిన సంఘటనలు ఉన్నాయి. ఈ యొక్క ప్రాంతమంతా బఫర్ జోన్ క్రింద వస్తుంది. అయినా యదేచ్ఛగా తిరుమల హిల్స్ పేరుతో ఫ్లాట్లు చేసి విక్రయించడం జరుగుతున్నది. తిరుమల హిల్స్ తో పాటు ఇంకో రెండు పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే, చొరవ తీసుకుని నేమిళ్ల గుట్ట తొలగించుటకు సహకరించిన నాయకులపై మరియు ఫ్లాట్లు విక్రయిస్తున్న తిరుమల హిల్స్ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. అలాగే కన్నాల గ్రామపంచాయతీ లో గల సర్వే నంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటలు ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలకు ఇంద్రమ్మ గృహాలకు కేటాయించాలి. లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్,సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని రైతు - కార్మికుల సంఘాల వేదిక డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మని రామ్ సింగ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, యం డి. చాంద్ పాషా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు, అంబాల మహేందర్ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శంకర్ ఏఐకేకేఎస్ రాష్ట్ర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

**సిరికొండ, అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్**



సిరికొండ మండల కేంద్రంలో కుమరం భీం చౌక్ వద్ద గురువారం కొమరం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ గ్రామాల పటేల్లు దేవరిలు మహజన్లు సార్మేడిలు విద్యార్థి సంఘం యువకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గిరిజన సంస్కృతి, ఆచారాలు, సాంప్రదాయ వస్తువుల ప్రాధాన్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొమరం భీమ్ చెప్పిన 'జల, జంగల్, జమీన్' నినాదం నేటికీ ప్రతి ఆదివాసి హృదయంలో జీవిస్తోందని, భీం ధైర్యం, నిబద్ధత, త్యాగం..నేటి యువతకు మార్గదర్శకమన్నారు. ఆదివాసుల హక్కులను కాపాడటానికి కట్టుబడి ఉందని అన్నారు. భీం ఆశయాల సాధన దిశగా భీం త్యాగం మనలో ధైర్యం నింపాలని, ఆయన కలలుగన్న సమాజం నిర్మించడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమరం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కోట్నక్ పాండు,తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్,తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు పెందుర్ అనిల్ కుమార్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందుర్ మహేంద్ర, గౌరవ అధ్యక్షులు సిడం నాగోరావ్, సార్మెడిలు తోడసం అమృత్ రావ్,కుమరం రఘురాం, గేడం దత్తు, ఎస్సై పూజ,వివిధ గ్రామాల పటేల్లు కుమరం రావుజీ పటేల్,తోడసం బాదు పటేల్, సిడం శంకర్ పటేల్, మెస్రం గోపిచంద్ పటేల్,బండు పటేల్, వివిధ గ్రామాల పటేల్లు దేవరిలు మహజన్లు సార్మేడిలు విద్యార్థి సంఘం యువకులు ,వివిధ పార్టీల నాయకులు పెంటన్న , చందు, ఎక్బల్, రోహీదాస్, సూర్యకాంతం,రంజాన్, లక్ష్మణ్, మల్లారెడ్డి, మల్లేష్, ఇమామ్, రంజాన్, లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు మహిళలు యువతులు తదితరులు పాల్గొన్నారు.



## వృధాగా పోతున్న భగీరథ నీరు

**నస్పూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలోని ఎస్ ఎల్ ఆర్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్తై,



త్రాగునీరు వృధాగా పోతున్నాయి. రెండు రోజులుగా పైపు లేకై నీరు, రోడ్డు మీదికి రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత యజమాన్యం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, స్థానికులు అంటున్నారు.

## రిమ్మలో బోగి ఎతమ్మ దేవత పూజ

**సిరికొండ, అక్టోబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో నేటి నుంచి బోగి ఎతమ్మ దేవత పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా నిర్వహించే ఈ ఉత్సవాలు గ్రామ సాంస్కృతిక చరిత్రకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయి. గ్రామ పెద్దలు, యువతతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గుస్సాడి కోలాటం సాంప్రదాయ నృత్యం, స్థానిక భక్తి పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా జరుగుతాయని, ఈ వేడుకలు కొన్ని రోజుల పాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిడం శంకర్ పటేల్, పెందుర్ పార్లధ్, మర్సుకోల అమృత్ రావు, సిడం సీతారాం, సిడం దేవరావు, పెందుర్ రాములు, సిడం లాల్ షాబ్, పెందుర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## పిల్లలు, గర్భిణీలు, తల్లుల పేరెంట్స్ కు అవగాహన

**జన్నారం, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా మంగళవారం జన్నారం, దండేపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్స్, పిల్లలు, గర్భిణీలు తల్లుల పేరెంట్స్కు పోషకాహారం పై టిడిసి లో ఐసిడిఎస్ పిడి రావుఫ్ ఖాన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషకాహారానికి సంబంధించిన ఫుడ్ స్టాల్స్ ను ఏర్పాటుచేసి, తినే ఆహార పదార్థాలపై అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రసాద అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సిడిపిఓ రేష్మ, ఏసిడిపిఓ ప్రియదర్శిక, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పోషణ అభియాన్ బిసి లక్ష్మి, జన్నారం, దండేపల్లి మండలాలకు చెందిన సూపర్వైజర్లు కవిత, పద్మ, దీపవాని, రమాదేవి, వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఓటు చోరీపై రోటి గూడెంలో సంతకాల సేకరణ

**జన్నారం,సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలం రోటి గూడెం లో మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి దేశంలో ఏ విధంగా అయితే ఓటు చోరీ చేస్తున్న విధానాన్ని ఎన్ఎస్యుఐ నాయకులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సంతకాలు సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు సోహెల్ షా ఖాన్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దాసరి గణేష్, గాజుల సత్తయ్య, భారతపు సత్యనారాయణ, గాజుల సత్తన్న, కయ్యం శ్రీనివాస్, సుగుణ, చిలివేరి మల్లేష్, చిలువేరి సత్తయ్య, పులి శెట్టి నాగేష్, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

**- ఎంఎల్‌హెచ్‌పి మహేష్**

**సిరికొండ, అక్టోబర్ 13 సూర్య మేజర్ న్యూస్**

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటానికి సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ఎంతో ఉపయోగకరమని, దీనిపై ప్రతి ఒక్కరికి



అవగాహన ఉండాలని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పి) మహేష్ సూచించారు. స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సాపూర్-టి ఆధ్వర్యంలో మంగళవారం రాయిగూడ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పి మహేష్ మాట్లాడుతూ అక్టోబర్ 13 నుండి 17 వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీపీఆర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల గుండె జబ్బులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. వ్యక్తి శ్వాస ఆగినప్పుడు లేదా గుండె స్పందన మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్సనే సీపీఆర్ అని వివరించారు. గుండెపోటు వంటి పరిస్థితుల్లో సకాలంలో సీపీఆర్ చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆత్రం భాస్కర్, ఏఎన్ఎం జరుబాయి, నీల తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# గుంతలమయంతో ప్రజల అవస్థలు, పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**- బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి - బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు స్పందించాలి - ఎంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్**




**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ నుండి కొత్త బస్టాండ్ వరకు ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేపించాలని బెల్లంపల్లి పాత మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ రోడ్లగుంతల మయం కావడం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆ గుంతలలో పడి చాలామంది కింద పడి గాయాలపాలవుతున్నారని ఇటు మున్సిపల్ అధికారులు కానీ, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కానీ స్పందించకపోవడం అనేది చాలా సిగ్గుచేటు. ప్రజల ప్రాణాలు కాపాడడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అదేవిధంగా రోడ్లమీద మట్టి ఊడువక రోడ్డు మీద వెళ్తున్న వాహనదారులకు మట్టి కళ్ళల్లో పడి యాక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉన్నాయని, లక్షల రూపాయలు వెచ్చించి దుమ్ము ఊడిచే యంత్రాన్ని తీసుకొచ్చినప్పటికీ దానినీ ప్రక్కన పెట్టడంలో అంతర్యం ఏమిటో అర్థం కావట్లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి రోడ్డును మరమ్మత్తులు చేపించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, ఖమ్మం శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు

**శ్రీరాంపూర్ ,అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు మానవత్వాన్ని చాటుకున్నారు.



గత కొన్ని రోజుల క్రితం తోటి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు వి.భాస్కర్ ఇంటి నుండి డ్యూటీకి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనానికి ఒక్కసారిగా వీధి కుక్కలు అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం బోల్తా పడడంతో తలకు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రి పాలయ్యాడు.తోటి సెక్యూరిటీ గార్డులందరూ 15,300 రూపాయలను జమ చేసి మంగళవారం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి చేతుల మీదుగా భాస్కర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జమ్మేదారులు కళ్యాణ్, శ్రీనివాస్,ఎస్ఈసిఎస్ఎస్ కాంట్రాక్టర్ శ్రీనివాస్,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కొరిటికల్ భీమన్న జాతర

**మామడ,అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో భీమన్న ఆలయం జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గోదావరి నదిలో స్నాన మాచరింపజేసిన అనంతరం భక్తులు ఆలయానికి చేరుకున్నారు. దేవతల కల్యాణం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి వీక్షించారు. భక్తుల కోలాటం, భజనలతో ఆలయ ఆవరణ మార్మోగింది.

## విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం

**మందమర్రి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 17 వ తారీఖున (శుక్రవారం) ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కీళ్లు, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, అస్తమా, స్త్రీ సంబంధిత, దీర్ఘకాలిక వ్యాధులకు గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఈఆర్ క్లబ్ లో (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మొబైల్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట,అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు మీయొక్క మొబైల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని స్థానిక విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల,కళాశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై సోమవారం లక్షెట్టిపేట ఏఎస్ఐ అన్వర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలం లో ప్రతి ఒకరి ఇంట్లో స్మార్ట్ మొబైల్స్ ఉండడం సహజమేనని ఆ ఫోన్లో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబర్లు, తదితర ముఖ్యమైన విషయాలన్నీ అందులో ఫీడ్ చేస్తారని, అందువల్ల సైబర్ మోసగాళ్లు పలు రకాల లింకులను పంపించడం జరుగుతుందని అన్నారు. మీయొక్క తల్లిదండ్రులు సరిగ్గా విద్య రానివారైతే అలాంటి లింకులు ఓపెన్ చేసినట్లయితే డబ్బులు అన్ని దోచేసుకుంటారని తెలిపారు. మీరు చదువుకున్నారు కాబట్టి మీ తల్లిదండ్రులకు ఇట్టి విషయాన్ని క్లుప్తంగా వివరించాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు ఫోన్లో, ఫ్రీ ఫైర్, తదితర యాప్ లు ఉంటాయని, వచ్చే క్రీడలతో పాటు పలు రకాల యాప్ లు ఉంటాయని ఓపెన్ చేసి ఆడినట్లయితే వాటి ద్వారా కూడా డబ్బులు మోసపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎవరు కూడా తెలియని మెసేజ్లు కానీ లింకులు గానీ వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయవద్దని కోరారు. విద్య నేర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి కానీ డ్రగ్స్ గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని అన్నారు. అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ మంగ, ఏటీపీ తిరుమల్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువుల లో గాలి కుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెంచికల్ పేట్, అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ద్వారా పశువుల్లో వేయబడే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల పశు వైద్యాధికారి బి.రాకేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేటి నుండి వచ్చే నెల 14 వ తేదీ వరకు నెల రోజులు ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీనిలో భాగంగా మండలంలోనీ అన్ని గ్రామాల్లో ఉన్న 4 నెలల వయసు పై బడిన పశు వులకు,గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామని,ఏ గ్రామానికి ఎపుడు వస్తారు అనేది ఒక రోజు ముందుగానే ఆ గ్రామంలో చాటింపు ద్వారా ముందస్తు సమాచారం ఇస్తామని, పశు పోషకులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**- పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం : కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలని తెలిపారు. రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు. రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని, ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వే బ్రిడ్జీలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు. రైతులు పంటలు అమ్మిన వెంటనే వారికి నిర్ణీత గడువులోపు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 'కపాస్ కిసాన్' యాప్ గోడప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## నేటి బాలలే రేపటి పౌరులు

**- జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల**

**లక్షెట్టిపేట, అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

నేటి బాలలే రేపటి పౌరులు అని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల అన్నారు. మంగళవారం లక్షెటిపేట పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మహిళలు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని నిలబడాలని ఆయన సూచించారు. మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని బాలికలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, న్యాయవాది గడికొప్పుల కిరణ్ , రహమతుల్లా ,రవీందర్ చాతరాజు, శివ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పొగాకు రహిత ప్రచారోధ్యమం

## పొగాకు ఉత్పత్తుల నివారణ సిపిఆర్ పై అవగాహన సదస్సు

**మందమర్రి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యువత ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పొగాకు రహిత యువత ప్రచారోద్యమం, అలాగే జీవనం కాపాడడానికి సిపిఆర్ ఎలా చెయ్యాలని వైద్యులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పొగాకు దుష్ప్రభావాల నుండి యువతను కాపాడే ధ్యేయంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత ఆదేశానుసారం మంగళవారం పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ మానస లు పాల్గొని సిపిఆర్ ఎలా చెయ్యాలో బొమ్మ సహాయంతో వైద్య సిబ్బందికి చేసి చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఆర్ ద్వారా వ్యక్తిని బ్రతికించవచ్చని వీటి గురించి ఆరోగ్య కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు, యువత, కళాశాల విద్యార్థులు తెలుసుకోవాలని దీని ద్వారా ప్రజలలో అవగాహన కలిగించి మరణాలు లేకుండా చేయాలని కోరారు. అలాగే ఆరోగ్యవంతమైన యువత దేశాభివృద్ధికి కీలకమని, ధూమపానం, పొగాకు లాంటి వ్యసనాలకు అలవాటు పడ్డవారు వెంటనే మానుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది చాలామంది పరోక్షంగా సిగరెట్ పొగా పీల్చడం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు సంభవించి మరణిస్తున్నారని, పొగ తాగే వారిలో గొంతు క్యాన్సర్ దారుణంగా పెరుగుతోందని హెచ్చరించారు. ధూమపానం తాగే వారి కంటే పొగ పీల్చే వారు సైతం ప్రమాదాల బారిన పడే అవకాశముందని స్పష్టం చేశారు. పొగాకు వాడకం అభివృద్ధికి ఆటంకం అని నినాదంతో జిల్లాలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పొగాకు అంటే తంబాకు, గుట్కా సిగరెట్టు, బీడీ, మత్తు లాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని, వీటి ద్వారా ఎంతో హానికరమైన పొగ వలన మన శరీరంలోని అవయవాలు అన్ని నష్టపడతాయని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాలలో తిరిగే సమయంలో పొగాకు వాడడం వలన వచ్చే దుష్ప్రభావాలను ప్రజలకు, యువతకు తెలిసేలా వారికి అవగాహన కల్పించాలని, అలాగే సిపిఆర్ పైన యువతకు అవగాహన కల్పించాలని ఆశ ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లింగారెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.